impact
www.impactmeasurement.co.in

Date : 12-Nov-2009 | Edition : Hyderabad | Page No.: 5 | Page Name: n.a. | Size: 249.99 sq. cm

Sector: FMCG | Circulation: 309422 | AVE: Rs.82496.32 | Frequency: Daily

Publication: Eenadu | Title: Allu Arjun in 7UP Star Program

ఈనాడు

# అపజయమే విజయానికి పునాది: అల్లు అర్జున్





బుధవారం తాజ్‌కృష్ణలో సెవెన్ అప్ స్టార్ కార్యక్రమంలో పాల్గొన్న అల్లు అర్జున్, బహుమతులు అందుకుంటున్న విజేతలు

హైదరాబాద్: 'డ్యాన్స్ పోటీల్లో నేను కూడా చాలా సార్లు ఓడిపోయా. అయినా ఎప్పుడూ బాధపడలేదు. అందుకే ఇవాళ ఇంతబాగా మీ ముందు డ్యాన్స్ చేయగలుగుతున్నా. పోటీల్లో ఓడిపోయిన వారు బాధపడొద్దు. గెలిచిన వారు గొప్ప అని... ఓడినవారు తక్కువ అని కాదు... కొన్ని ప్రమాణాలను పరిగణనలోకి తీసుకుని విజేతలను ఎంపిక చేశాం. 20మందిలో ఏడుగురిని విజేతలుగా ఎంపిక చేయడానికి చాలా ఇబ్బంది పడ్డా. ఎందుకంటే అందరూ ...ంతబాగా డ్యాన్స్ చేశారు. మీరంతా మంచి డ్యాన్సర్లుగా రాణిస్తారని సినీ హీరో అల్లు అర్జున్ అన్నారు. తాజ్‌కృష్ణలో బుధవారం సెవెన్‌అప్ కంపెనీ నిర్వహించిన 'సెవెన్ అప్ స్టార్ విత్ అల్లు' అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో రాష్ట్రంలోని 13 ప్రాంతాల నుంచి ఫైనల్ పోటీలకు 20 మంది డ్యాన్సర్లు చేరుకున్నారు. వీరికి ఫైనల్ పోటీలను నిర్వహించారు. ఇందులో కర్నూల్‌కి చెందిన అభినయ్‌కుమార్, ఎ.వెంకటేష్, వైజాగ్‌కు చెందిన లతిక, వరంగల్‌కు చెందిన మహేశ్, రాజమండ్రికి చెందిన నాని, నెల్లూరుకు చెందిన నవ్య, హైదరాబాద్‌కు శివ్‌కుమార్‌లను విజేతలుగా ఎంపిక చేశారు. వీరితో త్వరలోనే ఓ మ్యూజిక్ ఆల్బమ్‌ని తీయనున్నట్లు అల్లు అర్జున్ తెలిపారు. మొదట్లో ఈ పోటీలకు లక్షా ఇరవై వేల మంది పోటీ పడ్డారని... అందులో 20వేల మందిని ఎంపిక చేసి... వారిలో 3వేల మందిని డ్యాన్స్ పోటీలకు ఎంపిక చేశామన్నారు. ఇందులో 20మంది ఫైనల్‌కు అర్హత సాధించారన్నారు. యువతలో ఉండే ప్రతిభను వెలికి తీయడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. వికలాంగుడు ఫరీద్‌బాబా చేసిన నృత్యాన్ని అర్జున్ ప్రత్యేకంగా అభినందించారు.



© Eenadu

www.eenadu.net